క్లుప్తంగా

కుష్టుపై వైద్య సిబ్బందికి శిక్షణ



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవీంద్రకుమార్

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బందికి కుష్టువ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. లెప్రసీ ఫిజీషియన్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని వైద్య సిబ్బంది సందర్శించి కుష్టు వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరికైనా క్షయ లక్షణాలుంటే వైద్యాధికారికి సమాచారం అందించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ శశికాంత్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ విగ్నేష్, డీఎంవో వి.ప్రసాదరావు, ఎంపీహెచ్‌ఈవో ఎస్.ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు



విద్యార్థుల బయోమెట్రిక్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు

గంగవరం: మండలంలో పలు ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో-2 మల్లేశ్వరరావు సోమవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గంగవరం లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్‌ను ఆయన పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం కొత్తాడ కేజీబీవీను సందర్శించారు. వంటశాలను సందర్శించి వంటలను పరిశీలించారు. వంటశాల పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని సూచించారు. లూథరన్ ఎయిడెడ్ స్కూల్ హెచ్‌ఎం జీవితేశ్వరి, కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మావతి, ఎంఐ కో-ఆర్డినేటర్ సురేష్ దొర తదితరులున్నారు.

ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే




కొత్తభల్లుగూడలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్

అరకులోయ టౌన్: మండలంలోని లూథరన్ చర్చిలోని రెవరెండ్ సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో క్రైస్తవ సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

అరకులోయ రూరల్: కొత్తభల్లుగూడ పంచాయతీ కేంద్రంలో హార్ట్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మినిస్ట్రీస్ అండ్ వెల్ఫేర్ సంస్థ డైరెక్టర్ మాణిక్యం ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. జ్ఞానమ్మ, జక్కయ్య, జాన్, రాజేష్, సంజీవ్‌కుమార్, కిషోర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ హిమబిందు

చింతపల్లిరూరల్: గిరిజనులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డి.కె.హిమబిందు అన్నారు. మండలంలో లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు సెలవుపై వెళ్లడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్‌బాషా రోగులను పరీక్షించేందుకు దారకొండ వైద్యాధికారిని ఒక్క రోజు విధులు నిర్వహించేందుకు నియమించారు. ఈ మేరకు వైద్యాధికారి హిమబిందు 189 మందికి వైద్య పరీక్షలు చేశారు.ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా వ్యాధులు ప్రబలుతాయన్నారు. ఎవరైనా జ్వరం, జలుబు తదితర రోగాల బారిన పడితే త్వరితగతిన వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. నాటు వైద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు. ఎంపీహెచ్‌ఈవో గుల్లెల సింహాద్రి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు

- లబ్ధిదారులకు తక్షణమే ధ్రువపత్రాల జారీ



దుంబ్రిగుడలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి తదితరులు



దూసరపాములో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



అన్నవరంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ అనూషదేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి



పెదబయలులో సర్టిఫికెట్లు అందజేస్తున్న గ్రామ సచివాలయం సిబ్బంది

దుంబ్రిగుడ: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో అధికారుల బృందాలు సోమవారం పర్యటించాయి. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలను తక్షణమే అందజేశారు. కొందరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వివిధ రకాల ధ్రువపత్రాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందడానికి అర్హత ఉండి పొందలేకపోయిన వారి వివరాలు నమోదు చేసి ఆయా పథకాల్లో అర్హులందరినీ భాగస్వాములను చేస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యల్ని పరిష్కరించుకోవాలన్నారు. దుంబ్రిగుడ మండలంలోని పోతంగి, అరకు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 254 కుల, ఆదాయధ్రువపత్రాలను జారీ చేశారు. ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ, నాయకులు సింహాచలం, వైస్ ఎంపీపీ ఆనందరావు, కన్వీనర్ గణపతి, సర్పంచ్‌లు శారద, వెంకటరావు, ఉప సర్పంచ్ జగ్గు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని అన్నవరం, కొమ్మంగి సచివాలయాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు, డీఎల్‌పీవో కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్‌లు చిన్నబ్బాయి, లక్ష్మి, మండల కన్వీనర్ గణబాబు తదితరులు పాల్గొన్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం అన్నవరంలో 683 దరఖాస్తులకు 188, కొమ్మంగిలో 824 దరఖాస్తులకు 275 ధ్రువపత్రాలు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు.

పెదబయలు: మండలంలోని సీతగుంటలో జరిగిన కార్యక్రమంలో వీఆర్వో కె.సత్యారావు, డిజిటల్ అసిస్టెంట్ రాజా, వలంటీర్లు ప్రబిత తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, చిట్టింపాడులో జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు పాల్గొన్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం చిట్టింపాడులో 1464 దరఖాస్తులకు 217, రాజేంద్రపాలెంలో 850 దరఖాస్తులకు 200 ధ్రువపత్రాలను మంజూరు చేసినట్టు ఎంపీడీవో లాలం సీతయ్య చెప్పారు. తహసీల్దార్ తిరుమలరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సుమర్ల సూరిబాబు, ఎంపీటీసీ సభ్యుడు బిడిజన అప్పారావు, సర్పంచ్‌లు సింహాచలం, నూకాలమ్మ, నాయకుడు సత్యనారాయణ, డీటీ సీతారామ్, ఏవో ఉమాదేవి, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని ఫోక్స్‌పేట, ఊట్ల గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు, కొమ్మిశెట్టి బాలకృష్ణ, పి.కుమారి సర్పంచ్‌లు పి.లక్ష్మి, ఎం.లక్ష్మి, ఎంపీడీఓ హరికృష్ణ, తహసీల్దార్ కుమార్, డిటీ సత్యనారాయణ, ఈఓపీఆర్డీ జాస్మిల్లన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం ఫోక్స్‌పేటలో-554 దరఖాస్తులకు గాను 200, ఊట్లలో 225 దరఖాస్తులకు 112 పత్రాలు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు.

అడ్డతీగల: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-2 పరిధిలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.రాఘవన్, ఎంపీడీవో కె.బాపన్నదొర, తహసీల్దార్ తాతారావు తదితరులు పాల్గొన్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం 481 దరఖాస్తులకు గాను 122 ధ్రువపత్రాలు అందజేసినట్టు అధికారులు తెలిపారు.

గంగవరం: మండలంలోని మోహనాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, సర్పంచ్ కరుసం అక్కమ్మ పాల్గొన్నారు.వివిధ ధ్రువపత్రాల కోసం 550 దరఖాస్తులకు 515 పత్రాలు మంజూరు చేసినట్టు తహసీల్దార్ శ్రీమన్నారాయణ చెప్పారు. ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్.లక్ష్మి, డీటీ వీరభద్రరావు, ఆర్ఐ ఫయాజ్‌బాషా, ఈవోపీఆర్డీ నరసింగరావు, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి ఉప సర్పంచ్ వీరబాబు, కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని కింద్ర, దూసురిపాములో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి, ఎంపీడీఓ యాదగిరీశ్వరావు, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, సర్పంచ్‌లు సత్యన్నారాయణ, చీడి శివ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని రేగులపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, మండల ప్రత్యేకాధికారి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మురళీ, తహసీల్దార్ కె.అనసూయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకులం డైరెక్టర్ దీకొండ గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, గుజ్జాబాబు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రపాలెంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రమేష్, అధికారులు, నేతలు



ఊట్ల గ్రామంలో పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి తదితరులు



మోహనాపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం తదితరులు



అడ్డతీగలలో ధ్రువపత్రాలు పొందిన వారితో ప్రత్యేకాధికారి రాఘవన్, అధికారులు



రేగులపాడులో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

నేడు దుప్పలవాడలో గడప గడపకు

గూడెం కొత్తవీధి: మండలంలోని దుప్పులవాడ పంచాయతీ పరిధిలో రోన్యగూడ, కొత్తపాకలు గ్రామాల్లో మంగళవారం జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరుకానున్నట్టు ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. అనంతరం సీలేరు, దుప్పులవాడ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొవాలని కోరారు.

ఆత్మీయ వీడ్కోలు



మల్లికార్జునరావు మాస్టార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ భాగ్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు

ముంచంగిపుట్టు: మండలంలోని జర్రెల పంచాయతీ సెల్లుంపుట్టులోని ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్లున్న ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం దేశిది మల్లికార్జునరావును సర్పంచ్ నాయకం భాగ్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సోమవారం ఘనంగా సత్కరించి, సన్మాన పత్రాన్ని అందజేశారు. మల్లికార్జునరావు మాస్టారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. హెచ్‌ఎం ఎం.ధర్మారావు, ఉపాధ్యాయుడు కామేష్, సీఆర్‌పీ గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్ల ఏర్పాటు



వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో సోమవారం సర్పంచ్ కొర్రా సుభద్ర ఆధ్వర్యంలో వీధిలైట్లను ఏర్పాటు చేశారు. వీధిలైట్లు లేక పూజారిపాకలు, గూడెం ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ సుభద్ర చెప్పారు. వీధిలైట్ల ఏర్పాటుతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు అరుణ్‌కుమార్, లైన్‌మెన్ శివరామరాజు, సిబ్బంది ప్రసాద్, రామ్మూర్తి పాల్గొన్నారు

ఎమ్మెల్యే పాల్గుణ పరామర్శ



బాబురావును పరామర్శిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గంపరాయి బాబూరావు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆయనను సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీపీ సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, అరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, నేతలు సన్యాసిరావు, కొండలరావు, సులేమాన్, తిరుపతిరావు, గంగాధర్‌స్వామి తదితరులున్నారు.

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

అరకులోయ రూరల్: మండలంలో గన్నెల ఇరగాయి పంచాయతీ బోరుబెడ్డ, చిల్లిబడి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న రహదారి పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు. రహదారి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సంతోష్, సుబ్బారావు తదితరులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం



సొలభంలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



నులకమద్ది గ్రామస్తులకు సంక్షేమ పథకాలను తెలియజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

జి.మాడుగుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సుపరిపాలన, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో సొలభం-1 గ్రామ సచివాలయ పరిధిలో సొలభం, సొలభం కాలనీ, బెల్లంగరువు, తొటలగొంది గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 210 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకునే భాగ్యం కల్పించిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యారాస వెంకటలక్ష్మి, సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీలు మత్స్యరాస విజయయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు, ఏపీసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సుర్మని మత్స్యకొండంనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కళ్యాణం, నాయకులు సూర్యప్రకాష్‌నాయుడు, చిరంజీవినాయుడు, మత్స్యకొండం నాయుడు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వై.రామవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్టు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చెప్పారు. మండలంలోని యార్లగడ్డ గ్రామ సచివాలయ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కొమరవరం, నులకమద్ది, దారలోవ, చీడిపాకలు, శేషరాయి గ్రామాల్లో సోమవారం రాత్రి వరకు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి, మేలైన పాలన అందించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తోందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు, నాయకులు గుడ్ల త్రిమూర్తులు, కరణం కనక రాజు, మద్దికొండ భారతిబాబు, మడి బాబి, ఎం.నారాయణ రావు, బచ్చలి రమేష్, బలిరెడ్డి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి సన్మానం



ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీపీ రత్నకుమారి, సర్పంచ్ ఉషారాణి, నేతలు

సాక్షి,పాడేరు: పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని ఎంపీపీ రత్నకుమారి, సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు తదితరులు సన్మానించారు. వార్డు సభ్యుడు కొట్టగుల్లి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్: గన్నెల, లోతేరు, కొత్తభల్లుగూడ, కంఠబంసుగూడలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకురాలు ధనలక్ష్మి తదితరులు డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో తాగునీరు, మరుగుదొడ్లు తదితర సమస్యలున్నాయని ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయటౌన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని బస్కి, మాడగడ, లోతేరు, బొండం, ఇరగాయి పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులకు విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు పడడంతో సరఫరాకు అంతరాయం కలిగిందని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



విద్యార్థులకు పలకలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భాగ్యవతి

ముంచంగిపుట్టు: జర్రెల పంచాయతీ సెల్లుంపుట్టు గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ నాయకం భాగ్యవతి పలకలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. టీచర్లు ధర్మారావు, కామేశ్వరరావు, నేత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోల బాధ్యతల స్వీకరణ



జి.మాడుగుల ఎంఈవో బాబూరావుపడాల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



హుకుంపేటలో ఎంఈవో చెల్లయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అరకులోయటౌన్: మండల విద్యాశాఖ అధికారిగా వంతల త్రినాథరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు.

అనంతగిరి: మండల విద్యాశాఖ అధికారిగా కిల్లో బాలాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ఎంపీపీ శెట్టి నీలవేణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందగర్భంగా కిల్లో బాలాజీ మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని, అందరూ సహకారం అందించాలని కోరారు.

హుకుంపేట: మండల విద్యాశాఖాధికారిగా సోమెలి చెల్లయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిప్యూటీ డీఈవోగా విధులు నిర్వర్తించి ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఎంఈవో కార్యాలయంలో ఉపాధ్యాయులు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

జి.మాడుగుల: మండల విద్యాశాఖాధికారిగా చిట్టపులి బాబూరావుపడాల్ సోమవారం పదవీ బాధ్యతలు చేట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఏపీ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు జగన్‌మోహన్ రావు, శ్యామసుందరం, కృష్ణారావు, నాయకులు కైలాసం, రంజిత్‌కుమార్, అనసూయ, గిరిజా బాయి, నూకరత్నం, నాయుడు, సీఆర్పీలు తదితరులు ఘనంగా సన్మానించారు.


అభివృద్ధికి సహకరించాలి

ముంచంగిపుట్టు: పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసి సహకరించాలని కోరుతూ సర్పంచ్‌లు త్రినాథ్, సుభాష్, శివశంకర్ తదితరులు అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



ముంచంగిపుట్టులోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చింతపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



జి.మాడుగులలో అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు



రాజవొమ్మంగిలో పూజలు చేస్తున్న భక్తులు



అడ్డతీగలలో ఊరేగింపు నిర్వహిస్తున్న తణుకు వెంకటరామయ్య, భక్తులు



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న అమ్మాజీ

ముంచంగిపుట్టు/చింతపల్లి/జి.మాడుగుల/ కొయ్యూరు/అడ్డతీగల/రాజవొమ్మంగి: గురుపౌర్ణమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షిర్డీ సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. భారీ అన్నసమారాధన జరిగింది. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సాయంత్రం పుర వీధుల్లో సాయిబాబా పల్లకి సేవ జరిపారు. గ్రామాలన్నీ సాయి నామ స్మరణతో మార్మోగాయి. భక్తిగీతాలు ఆలపించారు. కోలాటం నృత్యాలు ఆకట్టుకున్నాయి.